# సమాజం

అమ్మతనం కొలువున్న మా ఊరిలో అతివలను అమ్మకానికి పెట్టిందీ సమాజం

అమృతం నిలువున్న మా ఊరిలో ఆకలిని రాజుని చేసిందీ సమాజం

నీటి తో నిండిన చెరువున్న మా ఊరిలో కరువు నింపిందీ సమాజం

సంక్రాంతి గేయం లాంటి మా ఊరిని సంగ్రామ గాయం చేసిందీ సమాజం.

ముగ్గులతో నిండిన మా ఊరిని బొగ్గులుగా మార్చిందీ సమాజం.

తొలి పొద్దు చూసే మా ఊరికి మలి పొద్దు లేకుండా చేసిందీ సమాజం

ప్రకృతి ఆనంద తాండవం చేసిన మా ఊరికి ఆకృతి లేకుండా చేసిందీ సమాజం

పక్షుల కిల కిల రాగాలను రుచి చూసిన మా ఊరిలో జాతి కక్షల కార్చిచ్చు లేపిందీ సమాజం

కోయిల పాటలలో ఆదమరచి నిదురోయే మా ఊరికి కాకి గోల కూడా లేకుండా చేసిందీ సమాజం

మా తాతలు ఆనందించిన మా ఊరిలో మరుతరాలకి ఆ ఆనవాలు కూడా లేకుండా చేసిందీ సమాజం

ప్రేమానురాగాలు వెలసున్న మా ఊరిలో ప్రేమోన్మాదాన్ని పెంచిందీ సమాజం.

మీ మహర్షి (కలం పేరు)

ప్రకాశ మూర్తి గుడిపాల, చిత్తూరు